# చిచ్చు రేపుతున్న కాంగ్రెస్

- ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారు.. • రైతుబంధును నిలిపి సంబురాలు చేసుకుంటున్న 'హస్తం' నాయకులు
- ఓటర్లను పక్కా ప్లాన్‌తో మభ్యపెడుతున్న బీజేపీ • ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబర్ 27 : అందరికీ తెలిసిన సామెతమాదిరిగా ఎవరికీ తెలియదన్నంటూ బీజేపీ, కాంగ్రెసోళ్లు దొంగలు అయి ఉండి దొంగ దొంగ అంటూ అరుస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. బీజేపీ పార్టీ పూర్తిగా కుల రాజకీయాలు చేస్తున్నదని తెలిపారు. మేము అధికారంలోకి వస్తే బీసీనీ సీఎం చేస్తామంటున్న బీజేపీ ఉత్తరాది రాష్ట్రాల్లో బీసీలను ఎందుకు సీఎం చేయడం లేదని ప్రశ్నించారు. ఎలాగైన తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదు? ఏమి చెబితే ఏమి ఇబ్బంది ఉండదని బీజేపీ పక్కాగా ప్లాన్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. సరిగ్గా నెల రోజుల కిందట వరకు బీజేపీ పార్టీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నేడు వచ్చి కుల, మతం చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు ఇబ్రహీంకు ఓటేస్తే మీరు పాకిస్తాన్‌కు ఓటేసినట్లు చెప్పి పార్టీ మారిన వెంటనే మా ఓటు మాకు కావాలి అని అడగడం ఎంత వరకు సమజసమన్నారు. ముస్లింలు అందరూ కాంగ్రెస్ అభ్యర్థి విధానాలను పూర్తిగా గమనించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రెడ్డి నాన్‌రెడ్డి అంటూ ప్రచారం చేసుకుంటు కులమతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. అందరం కుటుంబ సభ్యులుగా జీవనం సాగిస్తున్న మహబూబ్‌నగర్‌లో లేనిపోని కులమతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### రేవంత్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలది అహంకారంపు డీఎన్‌ఏ

రేవంత్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలకు అహంకారపు డీఎన్‌ఏ అని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాలంటే రేవంత్‌రెడ్డికి చిన్న చూపని, అందుకు చేతి వృత్తుల వారు వారి కుల వృత్తులు చేసుకుని జీవించాలని, వారికి రాజకీయాలు ఎందుకని గతంలో మాట్లాడారన్నారు. తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టిస్తానని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎంతో అహంకారంతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఉదయం నుంచి బడుగు బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాపై ఇలా దుర్మారంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపా రు. ఒక్క ఇంచులో భూమి కబ్జా చేస్తే కోర్టులు, మీడి యా వద్దకు వెళ్లే అవకాశం ఉన్న ఈ రోజుల్లో భూము లు, ఆస్తులు కబ్జా చేసేందుకు అవకాశం ఉంటుందా ? అని ప్రశ్నించారు. తనపై తన కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. రేవంత్‌రెడ్డి ఎం త పొలం దున్ని, పనిచేసి ఇంత సంపాదించారని, కోట్ల ఆ స్తులు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. చీటిం గ్, రౌడీ షీటర్లు, కబ్జాలకు పాల్పడిన వాళ్లు వారి దందా నడపడం లేదని, కాంగ్రెస్ వారితో జతకట్టి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. అందరూ వారిలా చిల్లమల్లరగా ఉండరని, తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లిన చరిత్ర తమదన్నారు.

### రైతుబంధును ఆపి ఇబ్బంది పెడుతుండ్రు..

గిప్పుడు ఎన్నికలప్పుడు రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చింది కాదని, రైతుబంధును ఆపి కాంగ్రెసోళ్లు సంబురపడుతున్నారని ఇది సరియైన విధానం కాదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. రైతుబంధుతోపాటు రైతు బీమా, కల్యాణలక్ష్మి, బీసీ బంధు, దళితబంధు, వంటి పథకాలన్ని అప్పటికే ఉన్న పథకాలని ఆపి ఏం సాధిస్తారన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేస్తున్న ఆరాచకాలు చూడండని, తినే అన్నంలో మన్ను పోసే రకం వారని విమర్శించారు. కౌలు రైతులకు పంట సాయం అందిస్తామని చెప్పుడుతున్న రేవంత్‌రెడ్డి మాటలకు రేపు కౌలుకు భూములు ఇవ్వడం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీకి 2, 3 సీట్లు కూడ రావని, గిది గమనించకపోగా లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్‌ను పాలమూరు మార్చుతాం ఇలా చెత్త అంటు బీజేపీ నేత లు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, అవసరమైతే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇస్తాం.. మంచిగా చేస్తాం ప్రజలను సుఖసంతోషాలతో జీవించేలా చేస్తామని మర్చి కేవలం కులమతాలకు విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఆరోపనలు చేస్తున్నారని ఇది సరియైన విధానం కాదన్నారు. ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

### ఓర్వలేకే ఆరోపణలు

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌లో దశ దిశలా జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 14 రోజులకు ఒక మారు తాగునీరు వస్తున్నా మహబూబ్‌నగర్‌కు వచ్చి ఆనాడు ఏ ఒక్కరు ఎందుకు మంచిగా చేయలేదన్నారు. గిప్పుడు మంచిగా అవుతున్న మహబూబ్‌నగర్‌కు వచ్చి మరింత మంచిగా జరిగితే తమ ఆగడాలు జరుగవని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఏమి చేస్తాం.. ఏమి చేయాలి ? అని అడగాలి అంతేకాని ఊరికే వచ్చి పోయి ఏవో మాట్లాడితే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులో లేరన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై తప్పుడు ఆరోపనలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోను ఊరుకునేది లేదన్నారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వ పూర్తిగా విఫలం కావడం జరిగిందని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ. నర్సింహులు, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ కొరమోని వెంకటయ్య, మూడా చైర్మన్ గంజి వెంకన్న, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాశ్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి ఉన్నారు.


ఉదండాపూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ముంపు నిర్వాసితులను ఆదుకుంటాం

- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నవంబర్ 27 : ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వల్లూరు, ఉదండాపూర్, ఖానాపూర్, పెద్దపల్లి, చిన్నపల్లి, కిష్టారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల పార్టీశ్రేణులు, ప్రజలు పెద్దెత్తున తరలివచ్చి లక్ష్మారెడ్డికి బోనాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉదంపూర్ రిజర్వాయర్ కోసం ఉదండాపూర్, వల్లూరు, ఖానాపూర్ ఆయాగ్రామాల ప్రజలు త్యాగం చేశారని వారి త్యాగం వృధాపోదన్నారు. మీత్యాగం వలన ఎంతో మంది రైతులు పంటలు పండించుకున్నారన్నారు. ముంపుగ్రామాల ప్రజలకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇక్కడ టూరిస్టుస్పాట్ ఏర్పాటు చేస్తారని అందులో మీగ్రామాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పింస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా ఏ కొత్త పథకం వచ్చినా మీగ్రామాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అదేవిధంగా నిర్వాసితులకు ప్లాట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి వంద దళితబంధు పథకం యూనిట్లు వస్తే ఈ మూడు గ్రామాల ప్రజలకే అందించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ వారి మాటలు నమ్మి మోసపోవ్వదని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుందన్నారు. దీంతో రైతులు తమకు ఇష్టం వచ్చిన సమయంలో మోటర్లు పెట్టుకుని పంటలు పండించుకుటున్నారన్నారు. అందుచేత పనిచేసే వారికే పట్టం కట్టాలని సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, పీఏసీసీఎస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు అరుణా, సత్యనారాయణ, శ్రీను, సువర్ణ, నర్సింహులు, నాయకులు అశోక్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, వెంకటయ్య, ఇంతియజ్‌ఖాన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం..

- కేసీఆర్ అంటేనే ప్రజలకు పూర్తి భరోసా
- ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పరిపాలనను కొనసాగిద్దామని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కౌకుంట్ల మండలం తిర్మలాపూర్, చిన్నచింతకుంట మండలం గూడూరు, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటువేయాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి కూడా సీఎం కావాలని ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, దళితబంధు వంటి మరిన్ని పథకాలు మ్యానిఫెస్టోలో చెప్పలేదన్న సంగతి గుర్తు చేస్తూ, అయిన కూడా పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఇలాంటి పథకాలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వచ్చే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేసీఆర్ భరోసాతో తెల్ల రేషన్‌కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 5 లక్షల బీమా అందిచనున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు ఆదరణ పెరుగుతుందని, కేసీఆర్‌పై ప్రజలకు పూర్తిగా భరోసా ఉందని, ఇతర పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు నమ్మకం లేదని, రానున్న ఎన్నికల్లో వారిని ప్రజలు మట్టుపెట్టెందుకు సిద్ధం ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరీ, పార్టీ మండలాధ్యక్షుడు కోట రాము, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిలకొండ, నవంబర్ 27 : రైతు వ్యతిరేక కాంగ్రెస్‌కు ఎన్నికలో ప్రజలు తగిన గుణపాఠం తప్పదని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శేరివెంకటాపూర్‌లో భార్య స్వాతిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గాలి హామీలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దశమార్చిన కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వ్యవసాయ సాగును పండుగ చేసి రైతులను అదుకొంటున్న బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. పుట్టిన గడ్డకు ఎలాంటి చెడ్డపేరు తీసుకరాలేదని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పోందానని తెలిపారు. మండలంలోని ప్రతి ఏకరాకు సాగునీరు అందించి రైతుల రుణం తీర్చుకొంటానని పేర్కొన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరమ్మ, నాయకులు మోహన్‌రెడ్డి, శివరాములుగౌడ్, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

## హస్తం పార్టీకి అధికారం ఇస్తే

# రైతు ఆత్మహత్యలు ఖాయం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, నవంబర్ 27 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రైతు ఆత్మహత్యలు పునరావృతమవడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆయన మండలంలోని పులిమామిడిలో ఇంటింటి ప్రచారంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, ఆ గ్యారెంటీలకు వారెంటీ లేదని విమర్శించారు. పక్కనే ఉన్న కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి అధికారం కట్టబెడితే రైతులను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మన కూడ కరెంటు కష్టాలు తప్పవని, రైతు బంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అందకుండా పోతాయన్నారు. ప్రజలు విజ్ఞతతో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, ఎంపీటీసీ జ్యోతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు వెంకట్రామారెడ్డి, శ్రీనివాసులు, సమరసింహారెడ్డి, భీంరెడ్డి, నర్సింహులు, శివరామారాజు, ఆర్.హన్మంతు, శాంతప్ప, రాంరెడ్డి పాల్గొన్నారు.